20-02-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు తనువు-మనస్సు-ధనము ద్వారా సత్యమైన ఆత్మిక సేవను చేయాలి, ఆత్మిక సేవ ద్వారానే భారత్ బంగారు యుగంగా అవుతుంది"

ప్రశ్న:- నిశ్చింతగా ఉండేందుకు సదా ఏ విషయాన్ని గుర్తుంచుకోవాలి? మీరు నిశ్చింతగా ఎప్పుడు ఉండగలుగుతారు?

జవాబు:- నిశ్చింతగా ఉండేందుకు ఈ డ్రామా పూర్తిగా ఏక్యురేట్ గా తయారుచేయబడి ఉంది అన్నది సదా గుర్తుండాలి. డ్రామానుసారంగా ఏదైతే కొనసాగుతుందో, అది పూర్తిగా ఏక్యురేట్ గా ఉంది. కానీ ఇప్పుడు పిల్లలైన మీరు నిశ్చింతగా ఉండలేరు, ఎప్పుడైతే మీరు కర్మాతీత అవస్థకు చేరుకుంటారో, అప్పుడు మీరు నిశ్చింతగా అవుతారు, దీని కొరకు యోగము చాలా బాగుండాలి. యోగీ మరియు జ్ఞానీ పిల్లలు దాగి ఉండలేరు.

ఓం శాంతి. పతిత-పావనుడైన శివుని భగవానువాచ. దేహధారి మనుష్యులను ఎప్పుడూ భగవంతుడు అని అనలేరని తండ్రి అర్థం చేయించారు. పతిత-పావనుడు భగవంతుడేనని, శ్రీకృష్ణుడిని పతితపావనుడు అనరు అని కూడా మనుష్యులకు తెలుసు. పాపం వారు చాలా తికమకలో ఉన్నారు. భారత్ లో ఎప్పుడైతే గందరగోళం ఏర్పడుతుందో, అప్పుడు శివబాబాకు రావాల్సి వస్తుంది. తండ్రి తప్ప ఇంకెవరూ దానిని సరి చేయలేరు. వారే పతితపావనుడైన శివబాబా, వారి గురించి కేవలం పిల్లలైన మీకు మాత్రమే తెలుసు. అది నంబరువారు పురుషార్థం అనుసారంగా తెలుసు. ఇక్కడ కూర్చుని ఉన్నా, రోజు విన్నా కానీ - మేము శివబాబా వద్ద కూర్చొన్నాము, వారు వీరిలో విరాజమానమై ఉన్నారు, వారు మనల్ని చదివిస్తున్నారు, పావనముగా తయారుచేస్తున్నారు, యుక్తులను తెలియజేస్తున్నారు అన్నది ధ్యాసలో ఉండదు.

మీరు స్వదర్శన చక్రధారులుగా అయి రచయిత మరియు రచనల జ్ఞానాన్ని పొంది, కామాన్ని జయించి జగజ్జీతులుగా అవుతారు. కావున ఆ తండ్రి పతితపావనుడు కూడా. వారు కొత్త రచన యొక్క రచయిత కూడా. ఇప్పుడు అనంతమైన రాజ్యాన్ని పొందేందుకు మీరు పురుషార్థం చేయండి. మేము శివబాబా నుండి రాజ్యభాగ్యాన్ని తీసుకుంటున్నాము అని ప్రతి ఒక్కరూ భావిస్తారు. అది కూడా యథార్థ రీతిలో అర్థం చేసుకోలేరు. కొందరికి కొంత తెలుసు, కొందరికి ఏ మాత్రము తెలియదు. శివబాబా అంటారు - నేను పతితపావనుడను. ఎవరైనా వచ్చి నన్ను అడిగితే నేను నా పరిచయాన్ని ఇవ్వగలను. మీకు కూడా తండ్రి తమ పరిచయాన్ని ఇచ్చారు కదా. శివబాబా అంటారు - నేను సాధారణ తనువులోకి ప్రవేశిస్తాను. ఇది సాధారణ తనువు. వృక్షం చివర్లో నిలబడి ఉన్నారు. పతిత ప్రపంచంలో నిలబడి ఉన్నారు, మళ్ళీ కింద తపస్య చేస్తున్నారు. వీరికి కూడా శివబాబానే తపస్య నేర్పిస్తున్నారు. రాజయోగాన్ని శివబాబా నేర్పిస్తారు. కింద ఆదిదేవుడు, పైన ఆదినాథుడు ఉన్నారు. బ్రాహ్మణులైన మేము శివబాబా సంతానము అని పిల్లలైన మీరు అర్థం చేయించవచ్చు. మీరు కూడా శివబాబా పిల్లలే, కానీ మీకు తెలియదు. భగవంతుడు ఒక్కరే, మిగిలినవారంతా సోదరులు. తండ్రి అంటారు - నేను నా పిల్లలనే చదివిస్తాను. ఎవరైతే నన్ను గుర్తిస్తారో, వారినే చదివించి దేవతలుగా తయారుచేస్తాను. భారత్ యే స్వర్గంగా ఉండేది, ఇప్పుడు నరకంగా ఉంది. ఎవరైతే కామాన్ని జయిస్తారో, వారే జగజ్జీతులుగా అవుతారు. నేను బంగారు ప్రపంచాన్ని స్థాపన చేస్తున్నాను. అనేక సార్లు ఈ భారత్ బంగారు యుగముగా ఉండేది, తర్వాత ఇనుప యుగములోకి వచ్చింది - ఇది ఎవ్వరికీ తెలియదు. రచయిత మరియు రచనల ఆదిమధ్యాంతాల గురించి ఎవ్వరికీ తెలియదు. నేను నాలెడ్జ్ ఫుల్. ఇది లక్ష్యము-ఉద్దేశ్యము. నేను వీరి సాధారణ తనువులోకి ప్రవేశించి జ్ఞానాన్ని ఇస్తాను. ఇప్పుడు మీరు కూడా పవిత్రంగా అవ్వండి. ఈ వికారాలను జయించడం ద్వారా మీరు జగజ్జీతులుగా అవుతారు. ఈ పిల్లలందరూ పురుషార్థం చేస్తున్నారు. తనువు-మనసు-ధనము ద్వారా ఆత్మిక సేవను చేస్తున్నారే కానీ దైహిక సేవ చేయడం లేదు. దీనిని ఆధ్యాత్మిక జ్ఞానం అని అంటారు. ఇది భక్తి కాదు. ద్వాపర-కలియుగాలు భక్తి యుగము, దానిని బ్రహ్మా రాత్రి అని అంటారు మరియు సత్య-త్రేతాయుగాలను బ్రహ్మా పగలు అని అంటారు. గీతా పఠనం చేసేవారు ఎవరైనా వస్తే గీతలో పొరపాటు ఉంది అని వారికి కూడా అర్థం చేయిస్తారు. గీతను ఎవరు వినిపించారు, రాజయోగాన్ని ఎవరు నేర్పించారు, కామంపై విజయం పొందడం ద్వారా మీరు జగజ్జీతులుగా అవుతారని ఎవరు చెప్పారు? ఈ లక్ష్మీ-నారాయణులు కూడా జగజ్జీతులుగా అయ్యారు కదా. వీరి 84 జన్మల రహస్యాన్ని కూర్చొని అర్థం చేయించాలి. ఎవరైనా కానీ జ్ఞానాన్ని తీసుకునేందుకు ఇక్కడికి తప్పకుండా రావలసి

ఉంటుంది కదా. నేను పిల్లలను చదివిస్తాను. కానీ మీలో కూడా ఎవరూ అంతగా అర్థం చేసుకోరు, అందుకే కోట్లలో కొందరు... అన్న గాయనం ఉంది. నేను ఎలా ఉన్నాను, ఏమై ఉన్నాను అన్నది కొందరికి 5 శాతం కూడా తెలియదు. మీరు తండ్రిని తెలుసుకొని పూర్తి రీతిలో స్మృతి చేయాలి. నన్నొక్కరినే ఎందుకు స్మృతి చేయరు? బాబా స్మృతిని మర్చిపోతున్నాము అని అంటారు. అరే, మీరు బాబాను స్మృతి చేయలేరా. ఇది కష్టతరమైన విషయమని తండ్రి అర్థం చేసుకుంటారు, అయినా కానీ పురుషార్థం చేయించేందుకు ఉత్సాహపరుస్తూ ఉంటారు. అరే, ఏ తండ్రి అయితే మిమ్మల్ని క్షీరసాగరంలోకి తీసుకువెళ్తున్నారో, విశ్వాధిపతులుగా తయారుచేస్తున్నారో, అటువంటివారిని మీరు మర్చిపోతున్నారా! మాయ తప్పకుండా మరపింపజేస్తుంది కూడా. సమయం పడుతుంది. మాయ ఎలాగైనా మరపింపజేస్తుంది అని చల్లబడిపోయి కూర్చుండిపోకూడదు. అలా కాదు, పురుషార్థం తప్పకుండా చేయాలి. కామంపై విజయము పొందాలి. నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి. ఏ విధంగా పిల్లలైన మీకు చెప్తానో, అలాగే ఎవరైనా పెద్ద జడ్జి వస్తే, వారిని కూడా తండ్రి - ''పిల్లలూ'' అనే సంబోధిస్తారు కదా, ఎందుకంటే నేను ఉన్నతోన్నతుడైన భగవంతుడిని. ఉన్నతోన్నతమైన చదువును రాకుమారులు-రాకుమారీల పదవిని పొందేలా చేసేందుకు నేనే చదివిస్తాను. తండ్రి అంటారు - నేను వీరిని చదివిస్తున్నాను. వీరే మళ్ళీ శ్రీకృష్ణునిగా అవుతారు. బ్రహ్మా-సరస్వతులే మళ్ళీ లక్ష్మీ-నారాయణులుగా అవుతారు. ప్రవృత్తి మార్గం ఈ విధంగా నడుస్తూ వస్తుంది. నివృత్తి మార్గము వారు రాజయోగాన్ని నేర్పించలేరు. రాజు-రాణి ఇరువురూ కావాలి. మేము రాజయోగాన్ని నేర్పిస్తాము అని విదేశాలకు వెళ్ళి చెప్తారు. కానీ వారు సుఖము కాకిరెట్టతో సమానము అని అంటారు, మరి అటువంటప్పుడు వారు రాజయోగాన్ని ఎలా నేర్పిస్తారు. కావున పిల్లలకు ఉత్సాహం కలగాలి. కానీ పిల్లలు ఇంకా చిన్నగా ఉన్నారు, యువతగా అవ్వలేదు. యువతకు ధైర్యము ఉండాలి.

ఇది రావణ సాంప్రదాయము అని తండ్రి తెలియజేస్తారు. మీరు - పతితపావనా రండి అని పిలుస్తారు. మరి ఇది పతిత ప్రపంచమా లేక పావన ప్రపంచమా? మేము నరకవాసులము అని మీరు భావిస్తారు కదా. ఇది దైవీ సాంప్రదాయమా? రామరాజ్యమా? మీరు రావణ రాజ్యానికి చెందినవారు కారా? ఇప్పుడు రావణ రాజ్యంలో అందరిదీ అసురీ బుద్ధి. ఇప్పుడు అసురీ బుద్ధిని దైవీ బుద్ధిగా తయారుచేసేవారు ఎవరు? ఈ విధంగా 4-5 ప్రశ్నలను అడిగినట్లయితే మనుష్యులు ఆలోచనలో పడతారు. పిల్లలైన మీ పని, తండ్రి పరిచయాన్ని ఇవ్వడము. వృక్షమైతే మెల్లమెల్లగా వృద్ధి చెందుతుంది. ఆ తర్వాత ఎంతగానో వృద్ధి చెందుతుంది. మాయ కూడా చుట్టూ తిరిగి ఒక్కసారిగా పడేస్తుంది. బాక్సింగ్ లో కూడా ఎంతోమంది మరణిస్తారు, అలాగే ఇందులో కూడా ఎంతోమంది మరణిస్తారు. వికారాలలోకి వెళ్ళారు అంటేనే మరణించినట్లు. మళ్ళీ కొత్తగా పురుషార్థం చేయాల్సి ఉంటుంది. వికారాలు పూర్తిగా హతమార్చేస్తాయి. ఏ తుప్పునైతే వదిలించుకుని పతితుల నుండి పావనులుగా అయ్యారో, ఆ సంపాదన అంతా అంతమైపోతుంది. మళ్ళీ కొత్తగా కృషి చేయాల్సి ఉంటుంది. అలాగని వారిని అనుమతించకూడదు అని కాదు. అలా కాదు, స్మృతి యాత్ర ఏదైతే చేశారో, చదివారో అదంతా సమాప్తమైపోయింది అని వారికి అర్థం చేయించాలి. వారు పూర్తిగా కింద పడిపోతారు. అయినా కానీ ఘడియ-ఘడియ అలా పడిపోతూ ఉంటే ఇక వారిని 'గెట్ అవుట్' (బయటకు వెళ్ళిపోండి) అని చెప్పడం జరుగుతుంది. ఒకటి, రెండు సార్లు చూడడం జరుగుతుంది. రెండు సార్లు క్షమించిన తర్వాత మళ్ళీ కేసు హోప్ లెస్ గా అయిపోతుంది. మళ్ళీ వచ్చినా కానీ పూర్తిగా డర్టీ క్లాస్ లోకి వస్తారు. పోల్చినప్పుడు అలానే చెప్తారు కదా. ఎవరైతే పూర్తిగా తక్కువ పదవిని పొందుతారో, వారిది డర్టీ క్లాస్ అని అనడం జరుగుతుంది. దాస-దాసీలు, ఛండాలులు, ప్రజలకు కూడా సేవకులు, ఇలా అందరూ తయారవుతారు కదా. వీరికి నేను చదివిస్తున్నాను, ప్రతి 5,000 సంవత్సరాల తర్వాత చదివిస్తాను అని తండ్రికి తెలుసు. ఆ మనుష్యులు లక్షల సంవత్సరాలు అని అనేస్తారు. ఇది తప్పకుండా 5,000 సంవత్సరాల విషయమే, తప్పకుండా ఇది ఆ మహాభారత యుద్ధమే అని మున్ముందు ఈ విధంగా కూడా అనడం మొదలుపెడతారు. కానీ వారు స్మృతి యాత్రలో ఉండలేరు. రోజురోజుకు టూ లేట్ అవుతూ ఉంటారు. ఎంతో గడిచిపోయింది, కొద్దిగా మాత్రమే మిగిలి ఉంది... అని అంటూ ఉంటారు కూడా. ఇవన్నీ ఈ సమయానికి సంబంధించిన విషయాలు. పావనముగా అవ్వడానికి ఇంకా కొద్ది సమయమే మిగిలి ఉంది. యుద్ధము ఎదురుగా నిలబడి ఉంది. మేము స్మృతి యాత్రలో ఉన్నామా అని మీ హృదయాన్ని ప్రశ్నించుకోవాలి. ఎవరైనా కొత్తవారు వచ్చినప్పుడు పిల్లలు తప్పకుండా ఫార్మ్ ను నింపించాలి. ఎప్పుడైతే ఫారమును నింపుతారో, అప్పుడే వారికి అర్థం చేయించగలుగుతారు. ఎవరైతే అర్థం చేసుకునేదే లేదో, వారు ఫార్మ్ ను ఏమి నింపుతారు? ఇలా ఎంతోమంది వస్తారు. చెప్పండి, పతిత పావనా రండి అని తండ్రిని పిలుస్తారు అంటే తప్పకుండా ఇది పతిత ప్రపంచము, అందుకే కదా - మీరు వచ్చి పావనంగా తయారుచేయండి అని పిలుస్తారు. ఆ తర్వాత కొందరు పావనంగా అవుతారు, కొందరు అవ్వరు. బాబా వద్దకు ఉత్తరాలైతే ఎన్నో వస్తాయి. అందరూ శివబాబా కేరాఫ్ బ్రహ్మా అని రాస్తారు. శివబాబా కూడా అంటారు - నేను సాధారణ

తనువులోకి ప్రవేశిస్తాను. ఇతడికి 84 జన్మల కథను వినిపిస్తాను. ఇంకే మనిషికీ రచయిత మరియు రచన యొక్క ఆదిమధ్యాంతాల గురించి తెలియదు. ఇప్పుడు తండ్రే మీకు తెలియజేసారు. ఈ చిత్రాలు మొదలైనవి కూడా బాబాయే దివ్యదృష్టిని ఇచ్చి అన్నింటినీ తయారుచేయించారు.

బాబా ఆత్మలైన మీకే చదివిస్తారు. ఆత్మలు వెంటనే అశరీరిగా అయిపోతాయి. స్వయాన్ని ఈ శరీరం నుండి అతీతంగా భావించాలి. బాబా అంటారు - పిల్లలూ, దేహీ-అభిమానీ భవ, అశరీరీ భవ. నేను ఆత్మలను చదివిస్తాను. ఇది ఆత్మలు మరియు పరమాత్మ యొక్క మేళా, దీనిని సంగమము యొక్క మేళా అని అంటారు. అంతేకానీ నీటి గంగ ఏమీ పావనంగా తయారుచేయదు. సాధువులు, సన్యాసులు, ఋషులు, మునులు మొదలైనవారు అందరూ స్నానాలు చేయడానికి వెళ్తారు. ఇప్పుడు గంగ పతితపావని ఎలా అవ్వగలదు? కామం మహాశత్రువు అని భగవానువాచ ఉంది కదా, దీనిపై విజయాన్ని పొందినట్లయితే మీరు జగజ్జీతులుగా అవుతారు. గంగ లేక సాగరము అనైతే అనరు. ఈ విధంగా జ్ఞానసాగరుడైన తండ్రి అర్థం చేయిస్తారు, వీటిపై విజయాన్ని పొందేందుకు నన్నొక్కరినే స్మృతి చేయండి, తద్వారా మీరు పావనంగా అవుతారు. దైవీ గుణాలను ధారణ చేయండి, ఎవ్వరికీ దుఃఖాన్ని ఇవ్వకండి. కామ ఖడ్గాన్ని నడిపించడము మొదటి నంబరు దుఃఖము. ఇదే ఆదిమధ్యాంతాలు దుఃఖమునిస్తుంది. సత్యయుగంలో ఇది ఉండదు. అది పావన ప్రపంచము. అక్కడ పతితులు ఎవ్వరూ ఉండరు. ఏ విధంగా మీరు యోగబలంతో రాజ్యాన్ని తీసుకుంటారో, అలాగే అక్కడ యోగబలంతో పిల్లలు జన్మిస్తారు. అక్కడ రావణ రాజ్యమే లేదు. మీరు రావణుడిని కాలుస్తారు, ఎప్పటి నుండి కాలుస్తూ వచ్చారు అన్నది తెలియనే తెలియదు. రామరాజ్యంలో రావణుడు ఉండడు. ఇవి బాగా అర్థం చేసుకోవలసిన విషయాలు, వీటిని తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. అర్థం చేయించడమైతే చాలా బాగా అర్థం చేయిస్తారు కానీ కల్పకల్పము ఎవరెంత చదివారో, అంతే చదువుతారు. పురుషార్థం ద్వారా అంతా తెలిసిపోతుంది. స్థూల సేవ యొక్క సబ్జెక్ట్ కూడా ఉంది, మనసా లేకపోతే వాచా, కర్మణా కూడా ఉంది. వాచా సేవ అయితే చాలా సహజము. మొట్టమొదటిది మనసా సేవ అనగా మన్మనాభవ, స్మృతి యాత్రలో ఉండాలి. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయాలి. బాబా నుండి శిక్షణను తీసుకోవాలి. తండ్రిని స్మృతి చేయలేనివారు ఎంతోమంది ఉన్నారు. అలాగని వారు జ్ఞానాన్ని స్మృతి చేయలేరు అని అనరు. వారు నన్నొక్కరినే స్మృతి చేయలేరు. స్మృతి చేయకపోతే శక్తి ఎలా లభిస్తుంది. తండ్రి సర్వ శక్తివంతుడు, వారిని స్మృతి చేయడం ద్వారానే శక్తి లభిస్తుంది, దీనినే పదును అని అంటారు. ఎవరైనా మంచి కర్మణా సేవ చేసినట్లయితే వారికి పదవి లభిస్తుంది. కర్మణా కూడా చేయకపోతే మరి ఏ పదవి లభిస్తుంది. సబ్జెక్టులు ఉంటాయి కదా. ఇవి అర్థం చేసుకోవలసిన గుప్తమైన విషయాలు. వారు యోగము-యోగము అని అంటూ ఉంటారు కానీ యోగము ద్వారా మీరు విశ్వ రాజ్యాధికారాన్ని తీసుకుంటారు అని అర్థం చేసుకోరు. యోగబలం ద్వారానే అక్కడ పిల్లలు జన్మిస్తారు. ఇది కూడా ఎవ్వరికీ తెలియదు. మీకు అర్థం చేయించడం జరుగుతుంది, అయినా కానీ అర్ధ కల్పం తర్వాత మీరు మాయకు దాసులుగా అయిపోతారు. మళ్ళీ మాయ మిమ్మల్ని ఇప్పుడు కూడా వదలదు. ఇప్పుడు శివబాబాకు బానిసలుగా అవ్వాలి. ఏ దేహధారులకు బానిసలుగా అవ్వకూడదు. సోదరీ-సోదరులు అని కూడా పవిత్రులుగా అయ్యేందుకే ఇప్పుడు అనడం జరుగుతుంది. మీరు దీని కన్నా ఉన్నతంలోకి వెళ్ళాలి. సోదరులుగా భావించాలి. సోదరీ-సోదరులు అన్న దృష్టి కూడా ఉండకూడదు.

డ్రామానుసారంగా ఏదైతే నడుస్తుందో, అది పూర్తిగా ఏక్యురేట్ గా నడుస్తుంది. డ్రామా చాలా ఏక్యురేట్. తండ్రి అయితే నిశ్చింతగా ఉంటారు. వీరికైతే చింత తప్పకుండా ఉంటుంది. ఎప్పుడైతే కర్మాతీత అవస్థ ఉంటుందో, అప్పుడు నిశ్చింతగా ఉంటారు, అప్పటి వరకు ఏదో ఒకటి జరుగుతూనే ఉంటుంది. యోగము మంచిగా ఉండాలి. యోగము కోసము బాబా ఇప్పుడు ఎక్కువ ధ్యానమును ఇప్పిస్తారు. ఘడియ-ఘడియ మర్చిపోతాము అని ఈ విషయంలోనే అంటారు. తండ్రి ఫిర్యాదు చేస్తారు, ఏ తండ్రి అయితే మీకు ఇంతటి ఖజానాను ఇస్తారో, వారిని మీరు మర్చిపోతున్నారు. ఎవరిలో జ్ఞానం ఉంది, ఎవరిలో లేదు అన్నది తండ్రికి తెలుసు. జ్ఞానీలు ఎప్పుడూ దాగి ఉండరు. వారు వెంటనే సేవ యొక్క ఋజువును చూపిస్తారు. మరి ఇవన్నీ అర్థం చేసుకోవాల్సిన విషయాలు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మాయ యొక్క బాక్సింగ్ లో ఓడిపోకూడదు. పురుషార్థంలో చల్లబడి కూర్చుండిపోకూడదు. ధైర్యమును ఉంచి సేవ

చేయాలి.

2. ఈ డ్రామా ఏక్యురేట్ గా తయారై ఉంది, అందుకే ఏ విషయము గురించి చింతించకూడదు. కర్మాతీత అవస్థను పొందేందుకు ఒక్క తండ్రి యొక్క స్మృతిలో ఉండాలి, ఏ దేహధారికీ బానిసగా అవ్వకూడదు.

వరదానము:- శ్రీమతం అనుసారంగా సేవలో సంతుష్టత యొక్క విశేషతను అనుభవం చేసే సఫలతామూర్త భవ

ఏ సేవనైనా చెయ్యండి, జిజ్ఞాసువులు ఎవరైనా వచ్చినా రాకపోయినా కానీ స్వయం, స్వయముతో సంతుష్టంగా ఉండండి. ఒకవేళ నేను సంతుష్టంగా ఉన్నట్లయితే సందేశము తప్పకుండా పని చేస్తుంది అన్న నిశ్చయాన్ని పెట్టుకోండి. ఇందులో ఉదాసీనులుగా అవ్వకండి. విద్యార్థులు పెరగకపోయినా ఫరవాలేదు, మీ ఖాతాలోనైతే జమ అయిపోయింది మరియు వారికి సందేశము లభించింది. ఒకవేళ స్వయం సంతుష్టంగా ఉన్నట్లయితే ఖర్చు సఫలమవుతుంది. శ్రీమతం అనుసారంగా కార్యాన్ని చేసారు, మరి శ్రీమతాన్ని అంగీకరించడము - ఇది కూడా సఫలతా మూర్తులుగా అవ్వటము.

స్లోగన్:- అసమర్థులైన ఆత్మలకు సమర్థతను ఇచ్చినట్లయితే వారి ఆశీర్వాదాలు లభిస్తాయి.